# ప్రపంచాధిపత్యానికై పోటీపడ్తున్న అమెరికా, చైనా

**సోవియట్** రిపబ్లిక్కుల సమాఖ్య చెదిరి పోయిన తర్వాత, అమెరికా ప్రపంచంలో ఏకైక అగ్రరాజ్యంగా కొనసాగింది. ప్రపంచంలో అతిపెద్ద ఆర్థికవ్యవస్థను అమెరికా కలిగి వుంది. ప్రపంచ సామ్రాజ్యవాదానికి నాయకత్వ పాత్ర గురించి అమెరికా సామ్రాజ్యవాదం ఊహించుకుంటోంది. మరోవైపున, ప్రపంచంలో రెండో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా చైనా ముందుకొచ్చి, నూతన తరపు సాంకేతిక పరిజ్ఞానాలైన కృత్రిమ మేధస్సు, క్వాంటమ్ కంప్యూటింగ్, అంతరిక్ష పరిశోధన వంటి రంగాలలో నాయకుడిగా వుంది. ఇది స్థిరంగా ఆసియా దేశాలలోని రాజకీయ, ఆర్థిక రంగాలలోకి చొచ్చుకొనిపోతూ ప్రపంచాధి పత్యానికై ప్రయత్నిస్తోంది.

ప్రపంచ దేశాలతో తమకున్న కూటములను తిరిగి బలీయం చేసుకోవటం ద్వారా ప్రపంచంపై పెత్తనం, ఆధిపత్యాలనే అమెరికా సామ్రాజ్యవాద వ్యూహాన్ని అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ దూకుడుగా అమలుచేస్తూ వస్తున్నాడు. సామ్రాజ్యవాద సైనిక అంగమైన 'నాటో'ను బలీయం చేయటం, విస్తరించటంలో భాగంగా ప్రపంచ సామ్రాజ్యవాదం పనుపున అమెరికా తన దుష్ట లక్ష్యాల సాధన కోసం ఉక్రెయిన్, రష్యాల నడుమ శత్రుత్వాన్ని రెచ్చగొట్టి, అవాంఛితమైన యుద్ధాన్ని ప్రేరేపించి, దానిని ప్రపంచంపై రుద్దింది. తటస్థంగా వున్న కొన్ని యూరప్ దేశాలని తమ కక్ష్యలోకి తెచ్చుకోవటం ద్వారా, 'నాటో'ను తిరిగి బలీయం చేసి, విస్తరించాలనే తన పథకంలో బైడెన్ సఫలమయ్యాడు.

అదే సమయంలో, అమెరికా - ఉక్రెయిన్ యుద్ధానికంటే ముందునుంచి కూడా, జోబైడెన్ నాయకత్వంలో అమెరికా తన ఆధిపత్యానికి, ప్రపంచంపై పెత్తనానికి చైనా విసిరే ఏ సవాల్‌నైనా కట్టడి చేయడానికి చాలా శక్తివంతంగా, వ్యూహాత్మకంగా, నిలకడగా తన వ్యూహాన్ని అమలు చేస్తోంది. ఆర్థిక, సైనిక రంగాల రెండింటిలో చైనాను కట్టడి చేసేందుకు 'క్వాడ్'ను ఒక వేదికగా అతను ఉపయోగిస్తున్నాడు. 'క్వాడ్' దేశాల నాయకులతో రెండు పర్యాయాలు బైడెన్ చర్చలు జరిపాడు. మొదటిసారి సమావేశం ఆన్‌లైన్ ద్వారా జరగగా, రెండవసారి మే 24న ఉక్రెయిన్ - రష్యా యుద్ధం ప్రారంభమైన తర్వాత టోక్యోలో ప్రత్యక్షంగా సమావేశం నిర్వహించారు.

"సైనికంగా, ఆర్థికంగా బలవంతపెట్టే అన్ని రూపాల నుండి స్వేచ్ఛగా వుండే విధంగా అంతర్జాతీయ నియమావళిని ఎత్తిపట్టాలనే నిర్ణయాన్ని పునరుద్ఘాటిస్తున్నామ"ని క్వాడ్ సమావేశపు సంయుక్త ప్రకటన పేర్కొంది. "మరో రూపంలో చెప్పాలంటే రెండవ ప్రపంచయుద్ధం తర్వాత నుండి ఇప్పటివరకు అమెరికా సామ్రాజ్యవాదం ప్రపంచంపై పెత్తనం, ఆధిపత్యమనే తన ప్రయోజనాలకనుగుణంగా ప్రపంచంపై రుద్దిన అంతర్జాతీయ నియమావళి''ని క్వాడ్ సదస్సు పునరుద్ఘాటించింది.

ఈ విధమైన వ్యూహం, ఆధిపత్య పథకాలతో క్వాడ్ సదస్సుకు ఒకరోజు ముందుగా టోక్యోలో జోబైడెన్ 'ఇండో పసిఫిక్ ఆర్థిక చట్రం'గా (ఐపిఇఎఫ్) పిలవబడే ఓ ఆర్థిక కూటమిని ఏర్పరిచాడు. దీనికి ప్రపంచ జిడిపిలో 40 శాతానికి ప్రాతినిధ్యం వహించే భారత్‌తో సహా ఆస్ట్రేలియా, బ్రూనె, ఇండోనేషియా, జపాన్, దక్షిణ కొరియా, మలేషియా, న్యూజిలాండ్, ఫిలిప్పీన్స్, సింగపూర్, థాయ్‌లాండ్, అమెరికా, వియత్నాం - మొత్తం 13 దేశాల నాయకులు హాజరయ్యారు. ఇది - అమెరికా యొక్క దశాబ్ద కాలం నాటి 'ఆసియాకీలు' కార్యక్రమాన్ని అమలుచేస్తూ అమెరికాతో సహా ఇండో - పసిఫిక్‌ను భౌగోళిక కూర్పుగా పునర్నిర్మించటమే. ఆసియా వ్యాపార గుమ్మంలో పాదం మోపేందుకు అమెరికాకు ఐపిఇఎఫ్ ఒక మార్గం మినహా వేరుకాదు. ఐపిఇఎఫ్‌ను ఏర్పాటు చేయటం గురించి అమెరికా ప్రకటనలు ఏమైనప్పటికీ ఇతర సభ్య దేశాలన్నింటికీ దాని ఉద్దేశ్యాలు ఇప్పటికీ తగినంత 'సరుకు' లేని అనిర్దిష్ట అంశాలుగానే ఉన్నాయి.

మరోవైపున ప్రపంచంలో రెండో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా ముందుకొచ్చిన చైనా కూడా ఆర్థిక, రాజకీయ రంగాలలో ప్రపంచంపై తన ఆధిపత్యాన్ని పెంచుకునేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తోంది. చైనా కూడా ఇందుకోసం తన ప్రయత్నాలలో భాగంగా అమెరికా ఆధిపత్య ప్రయత్నాలకు భిన్నంగా తన ఆధ్వర్యంలో వాణిజ్య కూటములనేర్పరచి, వాటిని నిర్వహిస్తూ వుంది. అమెరికా సామ్రాజ్యవాదం విధించిన 'పాత అంతర్జాతీయ నియమావళిని' చైనా మార్పు చేస్తోంది. అలాగే ప్రపంచ దేశాలపై కూడా ఆధిపత్యానికి అది తన ప్రయత్నాలు తాను చేస్తోంది.

చైనా ఒకవైపున అమెరికాతో సహకారం సాగిస్తూ, అమెరికా - చైనాల నడుమ పోటీ 'కొనసాగటానికి' అంగీకరిస్తూ, అదే సమయంలో ఇండో - పసిఫిక్ ప్రాంతంలో అమెరికా విభేద బీజాలను నాటుతోందంటూ 'క్వాడ్'ను 'ఆసియా నాటో'గా పిలుస్తోంది. "ఐపిఇఎఫ్ అనేది ప్రాంతీయ ఆర్థిక ఆధిపత్యం నెరపటానికి అమెరికా చేతిలో ఒక రాజకీయ ఆయుధమ'ని కూడా పేర్కొంది. అలాగే అమెరికా రాజకీయంగా ప్రేరేపిస్తుందని, ఆయుధాలు అందజేస్తుందని, ఆర్థిక అంశాలను ఆదర్శీకరిస్తూ ఆర్థిక అంశాల్ని సాధనాలుగా చేసుకొని ప్రాంతీయ

దేశాలను చైనా, అమెరికాలో ఒకరిని ఎంచుకొనే విధంగా బలవంతపెడుతోంది. శిబిరాలను ఏర్పరిచే ప్రయత్నం చేస్తూ ఒక నాటో లాగా లేదా ఆసియా పసిఫిక్ ప్రాంతంలో ప్రచ్ఛన్న యుద్ధానికి పూనుకుంటోంది.

మరోవైపున చైనా ఇండో-పసిఫిక్ ప్రాంతంలో బలవంతంగా అదుపు సాధించటంలో భాగంగా మత్స్యకారుల భద్రతకు చెందిన అన్ని విషయాలు కలగలిసి వుండే ఒప్పందంతో పది చిన్న పసిఫిక్ దేశాలకు సమర్ధన సంపాదించే ప్రయత్నాలు చేస్తోంది. సాంప్రదాయ సాంప్రదాయేతర భద్రతలో పసిఫిక్ పోలీసు అధికారులకు శిక్షణనివ్వాలని, చట్ట అమలు సహకారాన్ని విస్తృతపరచాలని చైనా భావిస్తోంది. పసిఫిక్ మహాసముద్రంలో లాభదాయకమైన 'టూనా క్యాచ్'తో సహా మత్స్యకారులకు సంయుక్త సముద్రవేట పథకాన్ని అభివృద్ధి చేసే ప్రయత్నంలో కూడా చైనా వుంది. "పసిఫిక్ దేశాలతో స్వేచ్ఛావాణిజ్య కూటమి' ఏర్పాటుకు చైనా ఆలోచన చేస్తోంది. సొలమన్ ఐలండ్స్, కిరిబటి, సమోవా, ఫిజి, టోంగా, వనౌటు, పపువాన్యూగినియాల ద్వారా 'అభివృద్ధి దృష్టి'కి ఆమోదముద్ర వేయించుకునే ప్రయత్నం చేస్తోంది. కూక్‌దీవులు, నియూ, ఫెడరేటెడ్ స్టేట్స్ ఆఫ్ మైక్రోనేసియాలతో చైనా ఆన్‌లైన్ సమావేశాలు నిర్వహిస్తోంది.

పైగా చైనా 'బ్రిక్స్' వేదికను – చైనా, భారత్, రష్యా, బ్రెజిల్, దక్షిణాఫ్రికా దేశాల నడుమ విన్-విన్ సహకారాన్ని (లావాదేవీలో పాల్గొన్న రెండు లేదా అంతకంటే ఎక్కువ పక్షాలు పరస్పర విధానాన్ని అనుసరించటం ద్వారా సాధారణ ప్రయోజనం పొందటం) అమలు చేయటానికి ప్రయత్నం చేస్తూ "అంతర్జాతీయ వ్యవస్థ పరిణామ క్రమానికి, ప్రపంచ పాలన, సాధారణ అభివృద్ధిని ప్రోత్సహించటానికి" బ్రిక్స్ వేదికను ఉపయోగిస్తున్నది. బ్రిక్స్ విదేశాంగ మంత్రుల సమావేశాన్ని ఉద్దేశించి చైనా అధ్యక్షుడు మే 19వ తేదీన ప్రసంగిస్తూ తాను బోధించిన 'ప్రపంచ అభివృద్ధి చొరవ' అమలుకు స్థిరమైన చర్యలు తీసుకోవలసిందిగా కోరాడు. బ్రిక్స్ నేతలు అంతర్జాతీయ వ్యవస్థ పరిరక్షణకు ప్రపంచ పాలనకు నాయకులని అభివర్ణిస్తూ "అంతర్జాతీయ వ్యవహారాల్లో అందరూ పాల్గొనాలని, అంతర్జాతీయ సూత్రాలను అందరూ కలసి రూపొందించాలని, అభివృద్ధి ఫలాలను అందరూ పంచుకోవాల"ని దృఢంగా పిలుపునిచ్చాడు. ఈ విధమైన భావజాలంతో అమెరికా సామ్రాజ్యవాదాన్ని సహకరించమని చైనా కోరుతోంది. ప్రపంచ పెత్తనం, ఆధిపత్యాలలో ఒక వాటా అమెరికాకు ఇచ్చే ఆటలో చైనా కూడా వుంది.

అయితే, అమెరికా సామ్రాజ్యవాదం ప్రపంచాన్ని దోచుకోవటంలో, ప్రపంచంపై ఆధిపత్యం చెలాయించటంలో చైనాతో రాజీ పడేందుకు అమెరికా సామ్రాజ్యవాదం నిరాకరిస్తోంది. 21వ శతాబ్దపు ఆర్థిక, సైనిక సమతుల్యతను నిర్వహించే పరుగులో చైనాతో పోటీపడేందుకు 'త్రీ-పిల్లర్' వైఖరిగా పిలవబడే దానితో చైనాను పూర్వపక్షం చేసే అమెరికా విధాన రూపాన్ని స్పష్టంగా, విపులంగా అమెరికా విదేశాంగ మంత్రి పేర్కొన్నాడు. చైనా 'ఒక పెద్ద ప్రమాదం'గా కనబడుతోందని, చైనా అంతర్జాతీయ విధానాన్ని తిరిగి రూపొందించాలని, ఆర్థిక, దౌత్యపర, సైనిక, సాంకేతికశక్తి, తదనుగుణమైన వారి చర్యలు గత 75 సం॥లకు పైగా నిలదొక్కుకొని కొనసాగుతున్న అంతర్జాతీయ విలువల నుండి దూరం చేస్తాయని అమెరికా పాలనా యంత్రాంగం నమ్ముతోందని ఆయన ప్రకటించాడు. తాను విధించిన 'అంతర్జాతీయ వ్యవస్థను తిరిగి పొందాలని అమెరికా కోరుకుంటోందని, అలాగే ఏది ఏమైనా ప్రపంచంపై తన పెత్తనాన్ని, ఆధిపత్యాన్ని చెలాయించాలని కోరుకుంటోందని దీనితో ఆయన స్పష్టం చేశాడు.

ఈ విధంగా ప్రపంచాధిపత్యం కోసం అమెరికా సామ్రాజ్యవాద నిజ ఉద్దేశాలు బహిరంగమయ్యాయి. 'క్వాడ్' సదస్సు, ఐపిఇఎఫ్‌ను బైడెన్ ప్రారంభించటం వంటివి ప్రపంచాధిపత్యం కోసం, తన ఆర్థిక ప్రయోజనాల కోసం అమెరికా సామ్రాజ్యవాదం తన వ్యూహాన్ని అమలుచేసే ప్రయత్నాలని రుజువయ్యాయి.

ప్రపంచాన్ని తన సామ్రాజ్యవాద ఆధిపత్యం క్రిందకు తెచ్చుకొని, మొరటుగా సూపర్ దోపిడీ చేసుకోవటానికి, చైనాతో పోటీపడుతూ అమెరికా ఐపిఇఎఫ్‌ను ప్రారంభించిందని స్పష్టమౌతోంది.

*****